# పోషకాహారం లోపం నివారణ దిశగా..



కిశోర బాలికలకు కిశోరామృతం ప్యాకెట్లు అందిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది (ఫైల్)



అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల బరువు కొలుస్తున్న సిబ్బంది (ఫైల్)

- **మండలంలో పకడ్బందీగా పౌష్టికాహారం పంపిణీ**
- **అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందజేత**
- **తగ్గుతున్న రక్తహీనత మరణాలు**

జైనూర్, అక్టోబర్ 30 : తెలంగాణ ప్రభుత్వం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న పోషకాహారం సత్ఫలితాలు ఇస్తున్నది. ఉమ్మడి రాష్ట్రంలో గిరిజన ప్రాంతంలో ఎనీమియా, రక్తహీనత కారణంగా యేటా చిన్నారులు, గర్భిణులు మృతి చెందిన దాఖలాలు ఉండేవి. అయితే తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందిస్తుండడంతో చిన్నారులు, బాలింతలు, గర్భిణుల్లో రక్తహీనత లోపం లేకుండా ఉంటున్నారు. జైనూర్ ఐసీడీఎస్ పరిధిలో 104 మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలు, 71 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. జైనూర్, సిర్పూర్-(యూ), లింగాపూర్ మండలాల్లో అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణకు ప్రభుత్వం సూపర్‌వైజర్లను నియమించింది. ఇవేగాకుండా ప్రాజెక్టు పరిధిలో అన్ని కేంద్రాలను పర్యవేక్షణకు సీడీపీవో అనే ప్రత్యేక వ్యవస్థ ఉంది. దీంతో జైనూర్ ప్రాజెక్టులోని కేంద్రాలు అధికారుల పర్యవేక్షణ కింద సమర్థవంతంగా పనిచేస్తున్నాయి. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు గ్రామాల్లోని చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారు. అంతేగాకుండా బియ్యం, పప్పు, నూనె, పాలు, మురుకులు, బాలామృతం, బాలామృతం ప్లస్, కిశోరామృతం, పాపు దినుసులు, గుడ్లు, రాగిపిండి, మక్కజొన్న రవ్వ, అదేవిధంగా గిరిపోషణ కింద ఐటీడీఏ ద్వారా జొన్నరవ్వ స్వీట్ మిక్స్, హాట్ మిక్స్, మల్టీగ్రెయిన్, పల్లి పట్టీలు, అందిస్తున్నారు. ప్రాజెక్టు పరిధిలో మొత్తం గర్భిణులు 781, బాలింతలు 360, చిన్నారులు 6114 మంది లబ్ధిదారులకు ప్రతిరోజు పోషకాహారం అందిస్తున్నామని ఐసీడీఎస్ సీడీపీవో ఇందిరా అంటున్నారు.

### ఐసీడీఎస్ వ్యవస్థను మరింత పటిష్టం చేస్తాం..

జైనూర్ మినీ ప్రాజెక్టు పరిధిలో ఉన్న ఐసీడీఎస్ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసి చిన్నారులకు అందు బాటులో పోషకాహారం సక్రమంగా అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు మా పర్యవేక్షణలో అంగన్ వాడీ కేంద్రాలు సక్ర మంగా పని చేస్తున్నాయి.

**-సీడీపీవో, ఇందిరా**


# కోవ లక్ష్మిని గెలిపించుకుందాం

- **ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హన్మాండ్ల జగదీశ్**
- **తిర్యాణి మండలంలో ఇంటింటా ప్రచారం**

తిర్యాణి,అక్టోబర్ 30: ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలుపించుకుందామని ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హన్మాండ్ల జగదీశ్ పిలుపునిచ్చారు. మండలంలోని గినుగూడ, గోపెర, కొలాంగూడ, నాగుగూడ, గోండుగూడ తదితర గ్రామాల్లో సోమవారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయి కమిటీల ద్వారా సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తుమన్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఏర్పాటులో కోవ లక్ష్మి పాత్ర కీలకమైనదని అన్నారు. అంతేగాకుండా జోడేఘాట్‌లో కుమ్రం భీం పేరిట మ్యూజియం ఏర్పాటు చేశారన్నారు. పీఏసీఎస్ చైర్మన్ సుంచు శ్రీనివాస్, వైస్ చైర్మన్ శ్రీనివాస్ , సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు మడావి గుణవంతురావ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



తిర్యాణి : మాట్లాడుతున్న ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హన్మాండ్ల జగదీశ్



జైనూర్ : జామ్నిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న మహిళలు

### జామ్నిగ్రామంలో..

జైనూర్,అక్టోబర్ 30: మండలంలోని జామ్ని గ్రామానికి చెందిన మహిళలు సొమవారం ఇంటింటా ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను మహిళలకు చూపిస్తూ గోడలకు అతికిస్తూ ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలుపించుకుందామని మండల నాయకుడు సతీశ్ ముండే పిలుపునిచ్చారు. ప్రచారంలో సర్పంచ్ మెస్రం రాహుల్, ఉపసర్పంచ్ సమాధాన్, నీలాబాయి, వనమాల, సంగీత మహిళలు తదితరులు ఉన్నారు.

## మహనీయులను స్మరించుకోవాలి



పోస్టర్ విడుదల చేస్తున్న అరిగెల నాగేశ్వర్‌రావు

ఆసిఫాబాద్, అక్టోబర్ 30 : జాతి కోసం పోరాడిన మహనీయులను స్మరించుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్‌రావు అన్నారు. రౌటసంకేపల్లి గ్రామంలో చేపట్టే కుమ్రం భీం, ఎడ్ల కొండు వర్ధంతి పోస్టర్లను తన నివాసం వద్ద నాయకులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం సీఎం కేసీఆర్ కుమ్రం భీం వర్ధంతిని అధికారికంగా చేపట్టడంతో పాటు జోడేఘట్‌ను రూ. 25 కోట్లతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ యాదవ్, ఉత్సవ కమిటీ చైర్మన్ కిష్టయ్య, సర్పంచ్‌లు బూసి భీమేశ్, శ్రీనివాస్, నాయకులు ఖాలీద్, శంకర్, సుగుణాకర్, సదాశివ్, షర్ఫొద్దీన్ తదితరులు ఉన్నారు.

## నేడు బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

రెబ్బెన, అక్టోబర్ 30 : మండలకేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని మంగళవారం ప్రారంభించనున్నట్లు ఆ పార్టీ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు కార్యాలయం ప్రారంభోత్సవం ఉంటుందని, మండల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## అర్లీ గ్రామంలో డ్రైడే



నిల్వ నీటిని పారబోస్తున్న ఆరోగ్య విస్తరణాధికారి రవిదాస్

వాంకిడి,అక్టోబర్ 30 : మండలంలోని అర్లీ గ్రామంలో డ్రైడే కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య విస్తరణాధికారి రవిదాస్ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటా తిరుగుతూ పరిసరాలు శుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్స్ భగవాన్‌దాస్, గోదావరి, బ్రీడింగ్ చెక్కర్ చంద్రశేఖర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రం షురూ..



సోయా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏడీసీసీ బ్యాంక్ అధికారులు

జైనూర్, అక్టోబర్ 30 : మండలకేంద్రంలోని మార్కెట్ గోదాంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏడీసీసీ బ్యాంక్ అధికారులు సోయా, మక్కా పంటల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ అసిస్టెంట్ ఈవో రాజేందర్ మాట్లాడుతూ సోయా క్వింటల్‌కు రూ. 4600, మక్కలు క్వింటాల్‌కు రూ. 2090 మద్దతు ధర చెల్లించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏడీసీసీ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ కిరణ్‌కుమార్, మార్కెట్ కమిటీ సిబ్బంది మధూకర్, సహకార సంఘం సీఈవో సోన్ కాంబ్లే జనార్దన్, తదితరులు ఉన్నారు.